

# ముఖ్యమంత్రి ఆదేశాలతో ఎమ్మెల్యే కుంభం కృషితో కదిలిన యంత్రాంగం

- 3రోజుల్లో ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి క్రింద నిధుల విడుదలకు హామీ

**భువనగిరి,రూరల్ ఆగస్ట్ 17 (ప్రజాజ్యోతి)**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశం,మేరకు భువనగిరి ఎమ్మెల్యే,కుంభం అనిల్ కుమార్ రెడ్డి సూచనల మేరకుబస్వాపురం

వివరాలు 2లో


జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి


ప్రతి అక్షరం ప్రజల కోసం

నల్గొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

మంగళవారం 18 ఆగస్టు 2026 పేజీలు:12



# పట్టణ ప్రజల సౌకర్యమే లక్ష్యంగా

# లిటిల్ కార్ట్ డోర్ డెలివరీ యాప్..

- 10 నిమిషాల్లో వస్తువుల డెలివరీ..
- అర్ధరాత్రి వరకు సేవలు..
- ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి..
- నల్లగొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి

**నల్లగొండ, ఆగస్టు 17, (ప్రజా జ్యోతి ):**

పట్టణ ప్రజలకు అవసరమైన వస్తువులను సులభంగా, వేగంగా ఇంటి వద్దకే అందించాలనే ఉద్దేశంతో లిటిల్ కార్ట్ డోర్ డెలివరీ యాప్‌ను ప్రారంభించడం అభినందనీయమని నల్లగొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి అన్నారు. నల్లగొండ పట్టణంలోని ముసంపల్లి రోడ్డులో ధరణి హోమ్స్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన లిటిల్ కార్ట్ డోర్ డెలివరీ సేవలను ఆయన ప్రారంభించారు.

వివరాలు 2లో

# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల పరిరక్షణ కోసమంటూ...!

- ఆర్డివో కార్యాలయం ఎదుట బి ఆర్ ఎస్ నిరసన



**మిర్యాలగూడ,ఆగస్టు 17,( ప్రజాజ్యోతి ):**

రాష్ట్రంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి ప్రతిష్టాత్మక సంక్షేమ పథకాలు పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో అండగా నిలిచాయి.అయితే ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాలకు మోక్షం పలికే విధంగా వ్యవహరిస్తూ, అర్హులైన లబ్ధిదారులకు సకాలంలో ప్రయోజనాలు అందకుండా చేస్తున్న తీరును నిరసిస్తూ సోమవారం మిర్యాలగూడ ఆర్డీవో కార్యాలయం ఎదుట బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఇలియాజ్ ఖాన్ కౌన్సిలర్లు,వార్డు ఇన్చార్జిల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు .అనంతరం ఆర్డీవో ఎస్.రమణారెడ్డి ని కలిసి వినతిపత్రం అందజేశారు.కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పథకాలకుసంబంధించిన పెండింగ్దరఖాస్తులను వెంటనే పరిష్కరించా లని, అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వం అందించాల్సిన ఆర్థిక సహాయాన్ని ఎలాంటి జాప్యం లేకుండా అందించాలని కోరారు .

వివరాలు 2లో

# పట్టణ ప్రజల సౌకర్యమే లక్ష్యంగా లిటిల్ కార్ట్ డోర్ డెలివరీ యాప్..

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. ప్రజలకు అవసరమైన నిత్యావసర వస్తువులు, గృహోపకరణాలు తదితర సామాగ్రిని సకాలంలో ఇంటి వద్దకే అందించేలా యాప్‌ను రూపొందించడం అభినందనీయమన్నారు. నూతనంగా వ్యాపారాన్ని ప్రారంభించిన నిర్వాహకులను ప్రజలు ప్రోత్సహించాలని, లిటిల్ కార్ట్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.లిటిల్ కార్ట్ డోర్ డెలివరీ సీఈఓ మేకల సతీష్‌రెడ్డి మాట్లాడుతూ.. యాప్ ద్వారా ఆర్డర్ చేసిన వస్తువులను 10 నిమిషాల్లో ఫాస్ట్ డెలివరీ చేసేలా సేవలను అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి అర్ధరాత్రి వరకు సేవలు కొనసాగుతాయని చెప్పారు. ప్రస్తుతం నల్లగొండతో పాటు పరిసర ప్రాంతాలు, సూర్యాపేట ప్రాంతాల్లో సేవలను విస్తరిస్తున్నామని, భవిష్యత్‌లో రాష్ట్రవ్యాప్తంగా లిటిల్ కార్ట్ సేవలను విస్తరించనున్నట్లు వెల్లడించారు.ఈ యాప్ ద్వారా నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కూడా చర్యలు తీసుకుంటున్నామని సతీష్‌రెడ్డి తెలిపారు. పూజా సామగ్రి, గృహప్రవేశ సామగ్రి, డెకరేషన్ వస్తువులు, నిత్యావసర సరుకులు, స్టేషనరీ, నూడుల్స్‌తో పాటు ప్రజలకు అవసరమైన వివిధ రకాల వస్తువులను ఆన్‌లైన్‌లో ఆర్డర్ చేసుకునే సదుపాయం కల్పించినట్లు చెప్పారు.కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గుమ్మల మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎడ్ల శ్రీనివాస్ కార్పొరేటర్లు సమద్, జానకి రామ్ రెడ్డి,ప్రొప్రైటర్ స్వాతి, మేనేజర్ పోరెడ్డి ప్రమోద్‌రెడ్డి, మర్రి నాగార్జునరెడ్డి, అలుగువెల్లి సత్యనారాయణ, ఎండి ఖయ్యూం బాబా, నాగరాజు సాయి కిరణ్ రెడ్డి,సౌజన్య, సృజన, జానకి, స్వాతి, ఝాన్సీ, దుర్గ, విజయ, సత్యరాణి, సావిత్రి స్థానిక కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వం మెడలు వంచైనా పథకాలను సాధించుకుంటాం

చండూరు ఆగస్టు 17 (ప్రజా జ్యోతి)





బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పిలుపు మేరకు కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా చండూరు మున్సిపాలిటీలో రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డితో పాటు చండూర్,మునుగోడు, గట్టుప్పల్,మర్రిగూడ,నాంపల్లి,సంస్థాన్ నారాయణపురం మండలాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, పేద కుటుంబాలకు అండగా నిలిచే కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల అమలులో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని ఆరోపించారు.ఈ పథకాలపై కోర్టు స్టే విధిస్తే,ప్రభుత్వం తరపున న్యాయవాదులు ఏమి చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు.కేసీఆర్‌ను విమర్శించడం తప్ప ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు చేసిందేమీ లేదని విమర్శించారు.ఇప్పటికే అమలులో ఉన్న సంక్షేమ పథకాలను ఒక్కొక్కటిగా నిలిపివేసే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు.కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కొనసాగించడంతో పాటు అర్హులైన లబ్ధిదారులకు బకాయి నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.అవసరమైతే ప్రభుత్వ మెడలు వంచైనా ఈ పథకాలను సాధించుకుంటామని కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేశారు.ఈ యొక్క కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి, మండల, పట్టణ అధ్యక్షుడు బొమ్మరబోయిన వెంకన్న, కొత్తపాటి సతీష్,మాజీ జెడ్పిటిసి కర్నాటి వెంకటేశం చండూరు మాజీ ఎంపీపీలు తోకల వెంకన్న,పల్లె కళ్యాణి,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తేలుకుంట్ల రాజకుమారి చంద్రశేఖర్, మున్సిపల్ కౌన్సిలర్లు సామ సుజాత యాదవ రెడ్డి, కొండ్రెడ్డి మధు,బొడ్డు సతీష్,ఉజ్జిని అనిల్ రావు,ఏతప్ప మధుసూదన్ రావు, అనపర్తి శేఖర్, శేఖరు మహిళలు వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి ఆదేశాలతో ఎమ్మెల్యే కుంభం కృషితో కదిలిన యంత్రాంగం

మొదటిపేజీ తరువాయి

రిజర్వా యర్ ను మరియు బిఎన్ తిమ్మాపురం పునరావాస నూతన,ఆర్ అండ్,ఆర్ కాలనీని మరియు అభివృద్ధి పనులను ఆర్ &ఆర్ కమిషనర్ శివ కుమార్ నాయుడు,యాదాద్రి భువనగిరి జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంక రెడ్డి ఇరిగేషన్,ఎస్సి పంచాయతీ రాజ్ ఎస్సి ఆర్డీవో కృష్ణారెడ్డి ఎమ్మార్వో,జగన్మోహన్ ప్రసాద్ బి ఎన్ తిమ్మాపురం సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి తో కలిసి ప్రాజెక్ట్ పనులను పరిశీ లించారు.అనంతరం ఆర్ అండ్ ఆర్,కమిషనర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు రేవంత్ రెడ్డి ఆదేశం మేరకు, సోమవారం బస్వాపూర్ రిజర్వాయర్ ను పునరావసర గ్రామాన్ని ప్రాజెక్టు అధికా రులతో కలిసి పరిశీలించడం జరిగిందని తెలిపారు.రెండు మూడు రోజుల్లో బిఎన్ తిమ్మాపురం ఆర్ అండ్ ఆర్ ఇండ్ల నష్టపరిహారం విడుదల చేస్తామని (ఆర్ అండ్ ఆర్) కమిషనర్ బిఎన్ తిమ్మాపురం సర్పంచ్ కి గ్రామస్థుల సమక్షంలో తెలియజేశారు. భువనగిరి ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఉప ముఖ్యమంత్రి బట్టి బట్టి విక్రమార్క ని పలుమార్లు కలిసితిమ్మాపురం నష్ట పరిహారాల,గురించి విన్న వించడంతో స్పందించిన ముఖ్యమంత్రి సోమవారం ఆర్ అండ్ ఆర్ కమిషనర్ ని ప్రభుత్వ అధికారుల, బృందాన్ని బస్వాపూర్ రిజర్వాయర్ మరియు ఆర్ అండ్ ఆర్ కాలనీ వద్దకు పంపించారని సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి తెలిపారు. అధికారులు రెండు మూడు రోజుల్లో నిధులు విడుదల చేస్తారని తెలపడం వారికి ఊరి ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో,భువనగిరి మాజీ సింగిల్విండో ఛైర్మన్ ఎడ్ల సత్తి రెడ్డి,సింగిల్ విండో డైరెక్టర్ ఉడుత ఆంజనే యులు,మాజీ ఉప సర్పంచ్ ఎడ్ల దర్శన్ రెడ్డి రావుల నందు,దంతూరి నరసింహ వల్లందాస్ గండయ్య,మోర నర్సిరెడ్డి నకిరేకంటి సుధాకర్ నకిరేకంటి రాము,వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల పరిరక్షణ కోసమంటూ...!

మొదటిపేజీ తరువాయి

ఒంటరి మహిళ పెన్షన్ కు దరఖాస్తు చేసుకునే మహిళలకు ఎమ్మార్వో కార్యాలయం ద్వారా అవసరమైన ధృవీకరణ పత్రాలను సులభంగా జారీ చేయాలని, అర్హత కలిగిన మహిళలు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలకు దూరం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లడం జరిగింది.పేద ప్రజల సంక్షేమానికిఉపయోగపడే పథకాలను నిర్వీర్యం చేయకుండా, వాటిని మరింతసమర్థవంతంగా అమలు చేయాలని, అర్హులైన ప్రతి కుటుంబా నికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు . ప్రజా సంక్షేమం కోసం బి ఆర్ఎస్ పార్టీ నిరంతరం ప్రజల పక్షాన నిలబడి పోరాటంకొనసాగిస్తుందని నాయకులు స్పష్టం చేశారు.అటుపై నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకు గ్రీవెన్స్ లో కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ కి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు దీపిక విజయ్, జానకమ్మ దుర్గాప్రసాద్, లావుడి అరుణ సుధాకర్, సందేశ్ రజిని అంజన్ రాజు,మర్రి అంజిబాబు, తిరుమలగిరి వజ్రం, వడ్డేపల్లి శ్రీనివాస్, జన్నపాల సునీత కిరణ్, ఎర్రమళ్ల దినేష్, నాయకులు జి.డి.ఆర్ జానీ, వార్డు ఇంచార్జ్ లు భూక్య రాంబాబు, రమావత్ భీమ్లా నాయక్, ఐల వెంకన్న గౌడ్, కందగట్ల అశోక్, పందిరి వేణు, షేక్ మస్తాన్, షేక్ ఖలీల్ తదితరులు ఉన్నారు.



# కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను రద్దు చేసేందుకు కుట్ర




- హైకోర్టు తీర్పును సాకుగా చూపి పథకాలను ఎత్తివేయాలని చూస్తున్నారు
- ఎన్నికల హామీ మేరకు తులం బంగారం ఇవ్వాలి
- కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ కొనసాగించాలని మహిళల నిరసన

తుంగతుర్తి, ఆగస్టు 17,(ప్రజా జ్యోతి):

పేదింటి ఆడబిడ్డలకు ఆత్మగౌరవంతో కూడిన వివాహాన్ని అందించేందుకు నాటి ముఖ్యమంత్రి తెలంగాణ ఉద్యమ సారథి కెసిఆర్ ప్రవేశపెట్టిన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను నిర్వీర్యం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తుందని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆరోపించారు. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు, తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ సూచనలతో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలను కొనసాగించాలని మహిళా నాయకులతో బిఆర్ఎస్ పార్టీ నాయకులు సోమవారం నియోజకవర్గ కేంద్రంలోని తెలంగాణ తల్లి చౌరస్తా వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తుంగతుర్తి మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య, తిరుమలగిరి మున్సిపల్ చైర్మన్ సంకేపల్లి రఘునందన్ రెడ్డి మాట్లాడుతూ...పేద కుటుంబాలకు అండగా నిలిచిన పథకాలను ఎత్తివేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా ప్రయత్నిస్తోందని మండిపడ్డారు.కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు కేవలం సంక్షేమ పథకాలు మాత్రమే కాదని, తెలంగాణ పేద కుటుంబాల ఆడబిడ్డల భవిష్యత్తు, ఆత్మగౌరవంతో ముడిపడిన కార్యక్రమాలని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ 2014 అక్టోబర్ 2న ఈ పథకాలను ప్రారంభించారని గుర్తుచేశారు. తొలుత రూ.51 వేల ఆర్థిక సహాయంతో ప్రారంభమైన ఈ పథకాన్ని దశలవారీగా రూ.75,116కు, అనంతరం రూ.1,00,116కు పెంచినట్లు తెలిపారు. కేసీఆర్ హయాంలో సుమారు 13 లక్షల మంది ఆడబిడ్డల కుటుంబాలకు రూ.13 వేల కోట్ల మేర ఆర్థిక సహాయం అందించినట్లు పేర్కొన్నారు.కోవిడ్ వంటి తీవ్రమైన ఆర్థిక సంక్షోభ సమయంలోనూ కేసీఆర్ ప్రభుత్వం కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను కొనసాగించిందని అన్నారు. అయితే ఎన్నికల సమయంలో కల్యాణ లక్ష్మితో పాటు పేద ఆడబిడ్డలకు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీని అమలు చేయడం లేదని విమర్శించారు.కల్యాణలక్ష్మి కోసం ఎదురుచూస్తున్న ప్రతి ఆడబిడ్డకు ఎన్నికల హామీ మేరకు తులం బంగారం కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతి ఆడబిడ్డకు పథకం అమలు జరిగేలా ఒత్తిడి తీసుకురావాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ఈ నిరసన కార్యక్రమంలో తుంగతుర్తి, తిరుమలగిరి మాజీ ఎంపీపీ లు గుండగాని కవిత రాములు గౌడ్,నెమరు గొమ్ముల స్నేహలత, కొమ్మినేని సతీష్, మాజీ వైస్ ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం యాదవ్, తిరుమలగిరి మున్సిపల్ కౌన్సిలర్ లు పనికర లక్ష్మి, సోమలక్ష్మి, శకుంతల, గీత, జ్యోతి, త్రిశూల్, సర్పంచులు చింతకుంట్ల మనోజ్, మేడుదల రమేష్ గ్రామ శాఖ అధ్యక్షులు, పార్టీ నాయకులు,మహిళలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

---



# బంజారాహిల్స్‌లో ఘనంగా ముగిసిన తీజ్ ఉత్సవాలు

- బంజారా సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా తొమ్మిది రోజుల పాటు భక్తిశ్రద్ధలతో వేడుకలు

భువనగిరి, ఆగస్ట్ 16 (ప్రజాజ్యోతి )

భువనగిరి పట్టణంలోని,31వ వార్డు బంజారాహిల్స్‌లో గత తొమ్మిది రోజులుగా బంజారా సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా భక్తిశ్రద్ధలతో నిర్వహించిన తీజ్ ఉత్సవాలు నేటితో ఘనంగా ముగిశాయి. ముగింపు కార్యక్రమంలో బంజారా మహిళలు, యువత,బస్తీ పెద్దలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేశారు.బంజారా సమాజంలో తీజ్ పండుగకు విశిష్టమైన ప్రాధాన్యత ఉంది. ఆడపడుచుల ఆత్మీయత, కుటుంబ సంక్షేమం, పంటల సమృద్ధి, సుఖసంతోషాలు, ప్రకృతి పట్ల గౌరవం, బంజారా సంస్కృతిసంప్రదాయాల పరిరక్షణ తీజ్ పండుగ ప్రధాన ఉద్దేశాలుగా భావిస్తారు. ముఖ్యంగా బంజారా మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి, పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ తీజ్‌ను ఆనందోత్సాహాలతో జరుపుకోవడం తరతరాలుగా వస్తున్న సంప్రదాయానికి నిదర్శనం.తీజ్ ఉత్సవాల ద్వారా యువతకు బంజారా సంస్కృతి, ఆచార వ్యవహారాలు, సంప్రదాయాలపై అవగాహన కల్పించడంతో పాటు, సమాజంలో ఐక్యత, సోదరభావం, మహిళల భాగస్వామ్యం మరింత బలపడుతుందని నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా 31వ వార్డు కౌన్సిలర్ సుమయ్య తబస్సుమ్ షఫీక్ అహ్మద్, మాజీ కౌన్సిలర్ వెంకట్ నర్సింగ్ నాయక్ పూజారులు బానోత్ భీమా,భూక్యా రవి,ఉత్సవ కమిటీ సభ్యులు బానోత్ సంతోష్ , కాలి, ,బానోత్ జానయ్య, బానోత్ సోమయ్య, బానోతు సరోజ , బానోత్ లలిత, బానోత్ జ్యోతి, బానోత్ అనుషా, బానోతు శత్రు నాయక్" గుగులోతు ఇందల్, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎండీ మజహార్, ఆబేదాలి, రాయల్ దయాగ్నొస్టిక్ అధినేత మొహమ్మద్ షఫీయుద్దీన్, సలీం, బస్తీ పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.తొమ్మిది రోజుల పాటు నిర్వహించిన తీజ్ ఉత్సవాలు ప్రశాంతంగా,సంప్రదాయబద్ధంగా విజయవంతం కావడంతో నిర్వాహకులు,పాల్గొన్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. బంజారా సంస్కృతి, సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించేందుకు ఇటువంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహించాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు.







# గుడిపల్లిలో వివో భవనాల నిర్మాణానికి స్థల పరిశీలన

## - ఆరు గుంటల ప్రభుత్వ భూమి కేటాయింపు

**దేవరకొండ,గుడిపల్లి, ఆగస్టు 17,( ప్రజా జ్యోతి ) :**

గుడిపల్లి మండల పరిధిలోని గుడిపల్లి గ్రామంలో వివో భవనాల నిర్మాణానికి స్థల ఎంపిక ప్రక్రియ పూర్తయింది. గ్రామంలోని సర్వే నంబర్ 826 లో మొత్తం రెండు ఎకరాల 28 గుంటల ప్రభుత్వ భూమి అందుబాటులో ఉంది. ఈ భూమిని గుడిపల్లి ఇన్‌చార్జ్ సర్వేయర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది శనివారం క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించారు.ఈ సర్వే అనంతరం, అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమి నుండి వివో-1 భవన నిర్మాణానికి మూడు గుంటలు, అలాగే వివో-2 భవన నిర్మాణానికి మూడు గుంటలు కలిపి.. మొత్తం ఆరు గుంటల భూమిని అధికారులు కేటాయించారు. ఇందుకు సంబంధించిన లొకేషన్ స్కెచ్, మ్యాప్‌ను ఇన్‌చార్జ్ సర్వేయర్ విజయలక్ష్మి గ్రామ సర్పంచ్ కూన్‌రెడ్డి రాజశేఖర్ రెడ్డికి అందజేశారు.ఈ భూమి కేటాయింపు మరియు సర్వే కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, ఆర్ఐలు సత్యరాజు, కొట్టే వెంకట్, విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ పూర్ణచందర్, విలేజ్ సెక్రటరీ విజయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. త్వరలోనే ఈ స్థలంలో భవనాల నిర్మాణ పనులు ప్రారంభం కానున్నట్లు సర్పంచ్ ఈ సందర్భంగా తెలిపారు.

# కొండమల్లేపల్లిలో తొలి ప్రజావాణి

## - తొలి రోజే 3 దరఖాస్తుల స్వీకరణ






**కొండమల్లేపల్లి, ఆగస్టు 17, (ప్రజాజ్యోతి):**

తెలంగాణ ప్రభుత్వం ప్రజావాణి కార్యక్రమాన్ని మండల స్థాయికి విస్తరించింది. ఇకపై ప్రతి సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అన్ని శాఖల అధికారుల సమక్షంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు కొండమల్లేపల్లి మండలంలో సోమవారం నుంచి ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా సోమవారం (17-08-2026) కొండమల్లేపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన తొలి ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుంచి వివిధ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించారు. మండలంలోని వివిధ శాఖలకు సంబంధించిన సమస్యలను ప్రజలు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.తొలి ప్రజావాణి కార్యక్రమంలో పంచాయతీరాజ్ శాఖకు సంబంధించిన 2 దరఖాస్తులు, రెవెన్యూ శాఖకు సంబంధించిన 1 దరఖాస్తు వచ్చాయి. మొత్తంగా 3 దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందేందుకు ప్రజావాణి కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు.ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాల ప్రకారం ఇకపై ప్రతి సోమవారం కొండమల్లేపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ కొండమల్లేపల్లి తెలిపారు. మండల ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలపై దరఖాస్తులు సమర్పించాలని ఆయన సూచించారు.

# ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి ప్రజావాణి ఎంపీడీవో చలపతి; తహసిల్దార్ దయానందం

## - ప్రజావాణిలో ఐదు దరఖాస్తులు




**తుంగతుర్తి, ఆగస్టు 17,(ప్రజా జ్యోతి),**

ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించినట్లు ఎంపీడీవో చలపతి, తాహసిల్దార్ దయానందం అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం నిర్వహించగా మొత్తం ఐదు దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఉదయం 10 గంటలకు ప్రారంభమైన ప్రజావాణి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కొనసాగింది.ఈ కార్యక్రమంలో మొత్తం 23 శాఖలకు చెందిన ప్రభుత్వ అధికారులు పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వచ్చిన ఐదు దరఖాస్తుల్లో మూడు రెవెన్యూ శాఖకు సంబంధించినవి కాగా, రెండు మండల పరిషత్‌కు సంబంధించినవని అధికారులు తెలిపారు.మండల పరిషత్‌కు సంబంధించి వచ్చిన దరఖాస్తుల్లో ఒకటి గ్రామంలో పందుల బెడదను నివారించాలని కోరుతూ ఉండగా, మరో దరఖాస్తు రోడ్డును ఆక్రమించిన విషయంపై ఫిర్యాదుగా వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మరియు తహసిల్దార్ మాట్లాడుతూ... మండల పరిధిలోని ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చి సాధ్యమైనంత వరకు మండల స్థాయిలను పరిష్కరించేందుకు ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలు, ప్రభుత్వ పథకాల అమలు, మౌలిక వసతులు, తాగునీరు, పారిశుధ్యం, పింఛన్లు తదితర సమస్యలకు సంబంధించి ప్రజలు ప్రజావాణిలో దరఖాస్తులు సమర్పించాలని సూచించారు.ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందజేసి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అధికారులు పేర్కొన్నారు. సమస్యల పరిష్కారానికి ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో చలపతి, తహసిల్దార్ దయానందం కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.



# డ్రగ్స్, సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

**హుజూర్ నగర్ ఆగస్ట్ 17 (ప్రజా జ్యోతి)**




జిల్లా ఎస్పీ కె. నరసింహ, ఐపీఎస్ ఆదేశాల మేరకు హుజూర్‌నగర్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు డ్రగ్స్, గంజాయి, మత్తు పదార్థాలు, ట్రాఫిక్ నిబంధనలు, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, షీ టీమ్స్‌పై పోలీస్ కళాబృందం ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హుజూర్‌నగర్ ఎస్ఐ నరేష్ మాట్లాడుతూ సైబర్ నేరాలు, రోడ్డు భద్రత, గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణతో పాటు మహిళల భద్రత కోసం షీ టీమ్స్ ద్వారా పటిష్టంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఇంటర్నెట్‌ను సద్వినియోగం చేసుకోవాలని, సైబర్ మోసగాళ్ల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బ్యాంకు ఖాతా వివరాలు, ఏటీఎం కార్డు వివరాలు, పిన్ నంబర్లు, ఓటీపీ వంటి వ్యక్తిగత సమాచారాన్ని ఇతరులకు వెల్లడించవద్దన్నారు. గుర్తుతెలియని వ్యక్తులు పంపే లింకులను క్లిక్ చేయడం, వాటిలో వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దని సూచించారు. సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930 టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్‌మాస్టర్ మహబూబ్ జానీ, పోలీస్ కానిస్టేబుళ్లు జానిమియా, మహేష్, మహిళా కానిస్టేబుల్ అనూష, హోంగార్డు కాశయ్య, పోలీస్ కళాబృందం ఇన్‌చార్జి యల్లయ్య, సభ్యులు గోపయ్య, సత్యం, చారి, కృష్ణ, నాగార్జున, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రావణ మాసం తొలి సోమవారం.. రామాలయంలో ప్రత్యేక పూజలు

## - భక్తిశ్రద్ధలతో సీతారామచంద్ర స్వామివారికి అభిషేకం

**నాగారం ఆగస్టు 17 ప్రజా జ్యోతి.**

మండల పరిధిలోని ఫణిగిరి గ్రామంలో రెండో భద్రాద్రిగా పేరుగాంచిన శ్రీశ్రీశ్రీ సీతారామచంద్ర స్వామివారి ఆలయంలో శ్రావణ మాసం తొలి సోమవారం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కురేశం సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో సీతారామచంద్ర స్వామివారికి భక్తులు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి, పూజలు చేశారు. స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. స్వామివారి దర్శనం, ప్రత్యేక పూజలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. ఈ కార్యక్రమంలో భక్తులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రమాదంలో గాయపడిన కార్యకర్తను పరామర్శించిన వడ్త్యా రమేష్ నాయక్

**మల్లేపల్లి, ఆగస్టు 17,(ప్రజాజ్యోతి):**

రోడ్డు ప్రమాదంలో గాయపడిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తను ఆ పార్టీ దేవరకొండ నియోజకవర్గ నాయకుడు వడ్త్యా రమేష్ నాయక్ పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. కొండమల్లేపల్లి మండలం పెండ్లిపాక గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త పాక అనిల్ కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదానికి గురై చేయి విరగడంతో ప్రస్తుతం ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న వడ్త్యా రమేష్ నాయక్ గురువారం పెండ్లిపాకలోని అనిల్ నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని చికిత్స, కుటుంబ పరిస్థితుల గురించి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రామ్‌బాబు యాదవ్, శంకర్ నాయక్, మాజీ సర్పంచ్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# ఉత్తమ పంచాయితీ కార్యదర్శి మరియు ఉత్తమ వ్యవసాయ విస్తరణ అధికారులకు ఘన సన్మానం

## - ఘనంగా సన్మానించిన వాయిలసింగవరం గ్రామ సర్పంచ్ నందిగామ శ్రీనివాసులు మరియు రైతులు....

**అనంతగిరి(ప్రజా జ్యోతి)**

**ఆగస్టు 17 2026 అనంతగిరి మండల రిపోర్టర్**



అసంతగిరి మండల పరిధిలోని వాయిలసింగవరం గ్రామంలో సూర్యాపేట జిల్లా కలెక్టర్ శ్రీ తేజస్ నంద్ లాల్ పవార్ చేతుల మీదుగా ఉత్తమ పంచాయితీ కార్యదర్శిగా ఎన్నిక అయిన వాయిలసింగవరం గ్రామ పంచాయితీ కార్యదర్శి సౌమ్య గారికి మరియు ఉత్తమ వ్యవసాయ విస్తరణ అధికారిగా అవార్డు గ్రహించిన పొనుగోటి అన్వేష్ రాజా గారిని ఈరోజున గ్రామ పంచాయితీ కార్యాలయంలో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ నందిగామ శ్రీనివాసులు మాట్లాడుతూ ఉత్తమ పంచాయితీ కార్యదర్శిగా ఎంపిక అయిన సౌమ్య గారిని మరియు ఉత్తమ వ్యవసాయ అధికారిగా ఎంపిక అయిన పొనుగోటి అన్వేష్ రాజాని అభినందించారు. త్రిపురవరం వ్యవసాయ విస్తరణ అధికారిగా రైతులకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ పథకాలపై రైతులకు అవగాహన కల్పించి అర్హత ఉన్న రైతులకు వాటి ప్రయోజనాలు అందేలా కృషి చేయడం అభినందనీయమన్నారు అలాగే ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పిస్తూ రైతుల ఆదాయం పెంచే దిశగా కృషి చేస్తున్న అన్వేష్ ని ఉత్తమ వ్యవసాయ అధికారి అవార్డు మరియు ఉత్తమ పంచాయితీ కార్యదర్శి అవార్డు లభించిన సౌమ్య ను గ్రామస్తులు రైతులు అభినందించారు. ఇట్టి సన్మాన కార్యక్రమంలో గ్రామపెద్దలు రైతులు కొల్లు సుబ్బారావు గద్దె రామారావు గుండ్లపల్లి వెంకన్న మేళ్ళచెర్వు చిన బిక్షం దేవులపల్లి నరసింహారావు గరిడేపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# నాగార్జున స్కూల్ ప్రిన్సిపాల్ రూపా రెడ్డి హత్య కేసు దర్యాప్తు పురోగతి 6 ప్రత్యేక పోలీసు బృందాలతో ముమ్మర గాలింపు

**దేవరకొండ,కొండ మల్లేపల్లి, ఆగస్టు 17, ( ప్రజా జ్యోతి) :**

కొండమల్లేపల్లి పట్టణంలోని జెబి కాలనీలో నివాసముంటున్న నాగార్జున స్కూల్ ప్రిన్సిపాల్ రూపా రెడ్డి దారుణ హత్య కేసు దర్యాప్తును నల్లగొండ జిల్లా పోలీసు యంత్రాంగం అత్యంత వేగంగా ముందుకు తీసుకెళ్తోంది. నల్లగొండ జిల్లా ఎస్పీ గారి ప్రత్యేక పర్యవేక్షణలో ఈ కేసు ఛేదన కోసం 6 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగింది.హత్య జరిగి దాదాపు వారం రోజులు కావస్తున్న నేపథ్యంలో, హంతకుడిని పట్టుకునేందుకు పోలీసులు అన్ని కోణాల్లో ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా ఈరోజు కొండమల్లేపల్లి సబ్ ఇన్స్పెక్టర్ ఆదేశాల అనుసారం పోలీసులు విజయేందర్ రెడ్డి మరియు చంద్రయ్య గారి ఆధ్వర్యంలో రూపా రెడ్డి నివాసం ఉన్న చుట్టుపక్కల ప్రాంతాలలో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు.రూపా రెడ్డి ఇంటి పక్కనే వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఉన్నందున, ఆ పరిసరాల్లో నివసించే వారిని మరియు వ్యాపారులను పోలీసులు ప్రత్యేకంగా విచారించారు. ఘటన జరిగిన సమయంలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు సంచరించారా అనే కోణంలో వివరాలు సేకరిస్తున్నారు.ప్రధాన దర్యాప్తు అంశాలు సాంకేతిక ఆధారాలు ఘటనా స్థలానికి సమీపంలో ఉన్న సీసీటీవీ ఫుటేజీలను, కాల్ డేటా రికార్డులను సాంకేతిక బృందం నిరంతరం విశ్లేషిస్తోంది.అనుమానితుల విచారణ ఇప్పటివరకు దాదాపు కొంత మందికి పైగా అనుమానితులను పోలీసులు క్షుణ్ణంగా విచారించారు.వ్యక్తిగత కోణాలు మృతురాలి కుటుంబ సభ్యులు, బంధువులతో పాటు వ్యక్తిగత, ఆర్థిక లేదా వ్యాపార వివాదాలు ఏమైనా ఉన్నాయా అనే కోణంలో ఆరా తీస్తున్నారు.కేసుకు సంబంధించిన ఖచ్చితమైన ఆధారాలను సేకరిస్తున్నామని, అతి త్వరలోనే నిందితులను గుర్తించి అదుపులోకి తీసుకుంటామని దర్యాప్తు అధికారులు వెల్లడించారు. ప్రజలు లేదా స్థానికులకు ఈ కేసు గురించి ఎలాంటి సమాచారం తెలిసినా పోలీసులకు సహకరించాల్సిందిగా కోరడమైనది.



## ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజావాణి ప్రారంభం

### - ప్రతి సోమవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహణ

**నడిగూడెం, ఆగస్టు 17, ప్రజాజ్యోతి:**

మండల ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు నడిగూడెం మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మంగ, ఎంపీడీవో మధుసూదన్ నాయక్ మాట్లాడుతూ ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రజావాణి నిర్వహించనున్నట్లు తెలిపారు. మండల ప్రజలు తమ సమస్యలపై దరఖాస్తులు సమర్పించి ప్రజావాణి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.తొలి ప్రజావాణి కార్యక్రమంలో రత్నవరం గ్రామానికి చెందిన ఊసునందిని ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో ఎల్-3 నుంచి ఎల్-1కు మార్చాలని కోరుతూ దరఖాస్తు సమర్పించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణికి ఒక దరఖాస్తు అందినట్లు ఎంపీడీవో తెలిపారు.ప్రజల సౌకర్యార్థం వైద్య విభాగానికి ప్రత్యేక కౌంటర్‌ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు.


# ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజావాణి ప్రారంభం

### - ప్రతి సోమవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహణ

**నడిగూడెం, ఆగస్టు 17, ప్రజాజ్యోతి:**

మండల ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు నడిగూడెం మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మంగ, ఎంపీడీవో మధుసూదన్ నాయక్ మాట్లాడుతూ ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రజావాణి నిర్వహించనున్నట్లు తెలిపారు. మండల ప్రజలు తమ సమస్యలపై దరఖాస్తులు సమర్పించి ప్రజావాణి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.తొలి ప్రజావాణి కార్యక్రమంలో రత్నవరం గ్రామానికి చెందిన ఊసునందిని ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో ఎల్-3 నుంచి ఎల్-1కు మార్చాలని కోరుతూ దరఖాస్తు సమర్పించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణికి ఒక దరఖాస్తు అందినట్లు ఎంపీడీవో తెలిపారు.ప్రజల సౌకర్యార్థం వైద్య విభాగానికి ప్రత్యేక కౌంటర్‌ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు.




## కోతుల బెడద పై ప్రజావాణిలో ఫిర్యాదు

**చింతలపాలెం, ఆగస్టు 17 (ప్రజా జ్యోతి) :**

మండల కేంద్రంలో రోజురోజుకూ పెరుగుతున్న కోతుల బెడదను అరికట్టి ప్రజలకు రక్షణ కల్పించాలని కోరుతూ గ్రామానికి చెందిన ఉదయ్‌కుమార్, సంజీవరెడ్డి సోమవారం ప్రజావాణిలో అధికారులకు దరఖాస్తు అందజేశారు. కోతుల గుంపులు ఇళ్లలోకి చొరబడి ఆహార పదార్థాలను ఎత్తుకెళ్లడంతో పాటు ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నాయని వారు పేర్కొన్నారు. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు బయటకు వెళ్లే సమయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కోతుల బెడద కారణంగా ప్రజలకు ఎలాంటి ప్రమాదం జరగకముందే సంబంధిత అధికారులు స్పందించి, వాటి నియంత్రణకు తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. గ్రామంలో ప్రత్యేక చర్యలు చేపట్టి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులను విజ్ఞప్తి చేశారు.



## పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

**రామన్నపేట ఆగస్టు 17( ప్రజా జ్యోతి)**

రామన్నపేట మండలం బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం మండల అధ్యక్షుడు బత్తుల వెంకన్న జన్మదిన సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యక్యాంపు కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యబత్తుల వెంకటేశమును శాలువతో సత్కరించి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.



## గ్రామ సమస్యలను పరిష్కరించాలని ఎండిఓకు విజ్ఞప్తి

**హాలియా,ఆగస్టు17(ప్రజా జ్యోతి)**

అనుముల మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఇబ్రహీంపేట గ్రామానికి చెందిన పలు సమస్యలపై అంజాద్ ఖాన్ మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) ఎండి మజీద్‌కు సోమవారం ఫిర్యాదు చేశారు. గ్రామ పరిధిలోని సమస్యలను తక్షణమే పరిష్కరించి ప్రజలకు ఉపశమనం కలిగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.గ్రామపంచాయతీలో పాలనా వ్యవహారాలు,పారిశుధ్య పనులు సజావుగా సాగేందుకు గాను తక్షణమే రెగ్యులర్ సిబ్బందిని నియమించాలని ఈ సందర్భంగా కోరారు.అలాగే, గ్రామంలోని సర్వే నెంబర్లు 152, 153 పరిధిలో ఉన్న ఎన్ఎస్పి ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురవుతోందని ఎంపీడీఓ దృష్టికి తీసుకువెళ్లారు.సదరు భూమి గ్రామపంచాయతీ పరిధిలోనిదని సూచిస్తూ గతంలో ఏర్పాటు చేసిన బ్లాక్ బోర్డును కొంతమంది తొలగించారని,ఆ భూమిని అక్రమంగా కబ్జా చేసి సాగు చేసుకుంటున్నారని వాపోయారు.ప్రభుత్వ భూమిని ఆక్రమించిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఫిర్యాదును స్వీకరించిన ఎంపీడీఓ స్పందిస్తూ,సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



## రెండు తలల గేదె దూడ జననం

**హాలియా,ఆగస్టు17(ప్రజా జ్యోతి)**

కొన్ని కొన్ని సార్లు చాలా విచిత్రమైన సంఘటనలు జరుగుతుంటాయి గేదె రెండు తలలు ఉన్న అరుదైన దూడకు జన్మనించింది.అలాంటి ఘటన అనుముల మండలంలో సోమవారం చోటు చేసుకుంది. గ్రామస్తులు జూనియర్ పశు వైద్యాధికారి ఎం.ఏ.హమీద్ తెలిపిన వివరాల ప్రకారం అనుముల మండలం పరిధిలోని అలీ నగర్(చెక్ పోస్ట్) గ్రామానికి చెందిన మహమ్మద్ హుస్సేన్ గేదె ఒక దూడకు జన్మనివ్వగా అది రెండు తలలు నాలుగు కాళ్లు ఒక శరీర భాగంతో జన్మించింది.ఓగేదే ఉదయం నుంచి ఈతకు ఇబ్బంది పడుతుంటే పశు వైద్య సిబ్బంది సమాచారం మేరకు అక్కడ చేరుకుని శస్త్ర చికిత్స చేసి దూడను బయటకు తీశారు.విషయం తెలుసుకున్న గ్రామస్తులు దూడను చూసేందుకు తరలివస్తున్నారు. ఈ పుట్టిన దూడను చూసి ఆశ్చర్యపోతున్నారు. జన్యుపరమైన లోపంతోనే ఇలా గేదె రెండు తలల కలిగిన దూడను జన్మిస్తుంటాయని, పిండ దశలో దూడకు శరీర అవయవ భాగాలు సరిగ్గా విభజన చెందకపోవడం వలన ఇలా జన్మిస్తుంటాయని జూనియర్ పశు వైద్యాధికారి ఎంఏ హమీద్ తెలిపారు.ఇలా పుట్టిన దూడలు బతికే అవకాశం చాలా అరుదని అన్నారు.





# పంచాయతీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్....

### - ఎంపీడీవో సుష్మకు వినతిపత్రం అందజేత

**అనంతగిరి( ప్రజాజ్యోతి) ఆగస్టు 17 2026**

అనంతగిరి మండలంలోని గ్రామ పంచాయతీ ఉద్యోగులు, కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ & వర్కర్స్ యూనియన్ మండల నాయకులు డిమాండ్ చేశారు.సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సుష్మ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న కార్మికులు కనీస వేతనాలు,ఉద్యోగ భద్రత లేకుండా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.గ్రామాల్లో పారిశుద్ధ్యం,అంటువ్యాధుల నివారణ వంటి కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్నప్పటికీ ప్రభుత్వం నుండి ఎలాంటి గుర్తింపు లేదని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు.పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేసి కనీస వేతనం రూ.26,000/- నిర్ణయించాలని,2వ పీఆర్సీ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. మల్టీపర్పస్ వర్కర్ విధానమైన జీవో 51ని రద్దు చేసి, కారోబార్,బిల్ కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ కల్పించాలని కోరారు.ముఖ్యమంత్రి హామీ ప్రకారం గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు నేరుగా ఖాతాల్లో జమ చేయాలన్నారు.వయసు మీదపడిన, అనారోగ్యంతో,మరణించిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగం ఇవ్వాలని,ఆన్‌లైన్‌లో నమోదు కాని కార్మికుల పేర్లను నమోదు చేయాలని విజ్ఞప్తి చేశారు.అలాగే మరణించిన కార్మికుని దహన సంస్కారాలకు కనీసం రూ.30,000/- ఆర్థిక సహాయం అందించాలని,పంచాయతీ కార్మికులందరికీ ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని కోరారు.ఎంపీడీవో సుష్మ మాట్లాడుతూ దరఖాస్తును ఉన్నతాధికారులకు పంపిస్తామని,ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో యూనియన్ నాయకులు గుండు సురేష్,ఇరుగు సత్యనారాయణ,హనుమంతరావు,... పాల్గొన్నారు.



## శ్రీ పార్వతి పరమేశ్వర స్వామి దేవస్థానంలో ఘనంగా నాగుల పంచమి

**రామన్నపేట ఆగస్టు 17 ప్రజా జ్యోతి.**



శ్రావణమాసం మొదటి సోమవారం మరియు నాగుల పంచమి పురస్కరించుకొని స్థానిక శ్రీ పార్వతీ పరమేశ్వర స్వామి దేవస్థానంలో ఉదయం ఏడు గంటలకు గణపతి పూజ నవగ్రహ పూజ స్వామివారి అభిషేకం నాగదేవతలకు అభిషేకం నిర్వహించారు అనంతరం ఆలయ ప్రాంగణంలో రధముకు రేకుల షెడ్డు నిర్మాణం కొరకు భూమి పూజ చేయడమైనది నిర్మాణదాత శ్రీ పున్న మార్కొండయ్య ధర్మపత్ని పుష్పలత సుమారు 1.35.000 రూపాయలతో షెడ్డు నిర్మాణం చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ పార్వతీ పరమేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ రాపోలురమేష్ ,గ్రామ ఉపసర్పంచ్ మూడు దుడ్ల అనుష రమేష్, మాజీ ఎంపీటీసీలు బడుగు రమేష్ ,పున్న వెంకటేష్ ,సీతారామచంద్రస్వామి దేవస్థానము మాజీ చైర్మన రాపోలు స్వామి, చేనేత సహకార సంఘం ఉపాధ్యక్షులు భారత మృత్యుంజయ, చేనేత సహకార సంఘం కోశాధికారి పున్న అమరేందర్ ,మాజీ ఉపసర్పంచ్ పున్న వెంకటేశం ,శ్రీ పార్వతీ పరమేశ్వర స్వామి దేవస్థానం ఆలయ ధర్మకర్తలు బలుగూరి లింగస్వామి, కొంగరి జంగయ్య, సింగం నరసింహ ,సంగిశెట్టి గణేశ, చేనేత సహకార సంఘం డైరెక్టర్ గుండు శాంతి కుమార్ ,అప్పం గోయల్ గోపాల మిత్ర కంకల మల్లేశం, రామాలయం మాజీ ధర్మకర్తలు మొగిలి శ్రీనివాస్ ,తుంగ నరసింహ కునూరు వెంకటేశం, పద్మశాలి సంఘం డైరెక్టర్ ఆటి పాముల రంగయ్య, కట్ట గోపాల్ రెడ్డి ,తుమ్మోజ్ పవన్, ఆలయ పూజారి అప్పం రాములు ,పృధ్వీరాజ్, భక్తులు పాల్గొన్నారు.

# శ్రీ ఆది మహావిష్ణువును దర్శించుకున్న ఈవీఎల్వీ ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్

## - ఘన స్వాగతం పలికిన ఆలయ కమిటీ చైర్మన్, మాజీ సర్పంచ్

## - తీర్థప్రసాదాలు, వేద ఆశీర్వచనాలు అందించిన అర్చకులు

## - ఆలయ ప్రాశస్త్యం, అభివృద్ధి పనులను వివరించిన చైర్మన్

**చౌటుప్పల్, ఆగస్టు 17 (ప్రజాజ్యోతి):**



చౌటుప్పల్ మండల పరిధిలోని చారిత్రాత్మక దేవలమ్మనాగారం గ్రామంలో వెలసిన శ్రీ ఆది మహావిష్ణు దేవాలయాన్ని సోమవారం ఈవీఎల్వీ ఫౌండేషన్ చైర్మన్ ఎల్వీ భాస్కర్ దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణానికి విచ్చేసిన ఆయనకు ఆలయ కమిటీ చైర్మన్ వరకాంతం జంగారెడ్డి, మాజీ సర్పంచ్ వర్కల మహేందర్ గౌడ్ గ్రామ ప్రముఖులతో కలిసి పూలమాలలు, శాలువాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గర్భగుడిలో కొలువుదీరిన శ్రీ ఆది మహావిష్ణువు మూలవిరాట్టుకు ఆయన ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు వేద మంత్రోచ్ఛారణల నడుమ ఆయనకు తీర్థప్రసాదాలు అందజేసి, స్వామివారి శేషవస్త్రాలతో సత్కరించి వేద ఆశీర్వచనాలు పలికారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, ఆలయ విశిష్టత, భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాల గురించి ఆలయ చైర్మన్ వరకాంతం జంగారెడ్డి ఆయనకు సవివరంగా తెలియజేశారు. గ్రామీణ ప్రాంతంలో ఇంతటి ప్రాచీన, ఆధ్యాత్మిక వైభవం కలిగిన దేవాలయం ఉండటం ఎంతో సంతోషకరమని, ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఈవీఎల్వీ ఫౌండేషన్ చైర్మన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ పాక రాము, గ్రామ నాయకులు రాసాల జంగయ్య, ఎస్కే హాజరాత్, జెనిగాల శ్రీను, జెనిగాల శ్రీశైలం, సిలువేరు రమేష్, మల్కాపురం లింగస్వామి, దోనూరి వెంకట్ రామ్ రెడ్డి, పాక రఘు, ఇమ్రాన్, బిట్టి గాలయ్య, గుడేటి మల్లేష్ లతో పాటు పలువురు గ్రామ ప్రముఖులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజావాణికి మిశ్రమ స్పందన

## - పది వినతులు.. పంచాయతీరాజ్‌కు ఐదు, రెవెన్యూకు నాలుగు, ఇరిగేషన్‌కు ఒకటి

## - కోతుల బెడద, కుంట పరిరక్షణ సమస్యలపై వినతులు

**చింతలపాలెం, ఆగస్టు 17 (ప్రజా జ్యోతి) :**

ప్రజల సమస్యలను నేరుగా పరిష్కరించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మండల కేంద్రాల్లో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి చింతలపాలెం మండలంలో మిశ్రమ స్పందన లభించింది. గ్రామాల్లో కార్యక్రమంపై విస్తృతంగా ప్రచారం లేకపోవడంతో మొత్తం పది వినతులు మాత్రమే అందాయి. పంచాయతీరాజ్ శాఖకు సంబంధించి ఐదు వినతులు వచ్చాయి. ఇందులో గ్రామంలో పెరుగుతున్న కోతుల బెడదను అరికట్టాలని ఒక వినతి, మండల కేంద్రంలోని బుడే సాబ్ కుంటను అక్రమణలకు గురికాకుండా కాపాడాలని, కుంటలో వ్యర్థాలు వేయడం వల్ల వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున శుభ్రపరిచి ఆధునీకీకరించాలని కోరుతూ రెండు వినతులు అందాయి. పులిచింతల కాలనీలో తాగునీటి సమస్య పరిష్కరించాలని ఒక వినతి, గుడిమల్కాపురంలోని ఆలయానికి సంబంధించిన సమస్యపై మరో వినతి అందింది. రెవెన్యూ శాఖకు సంబంధించి నాలుగు వినతులు అందగా, ఇరిగేషన్ శాఖకు సంబంధించి శివగంగ లిఫ్ట్ ఎత్తిపోతల పథకానికి మరమ్మతులు పూర్తి చేసి తిరిగి నడిపించాలని కోరుతూ ఒక వినతి వచ్చింది. అయితే ప్రజావాణిలో ఏయే సమస్యలపై అధికారులను సంప్రదించవచ్చు, ఏయే శాఖల అధికారులు అందుబాటులో ఉంటారనే విషయంపై గ్రామాల్లో ముందస్తు సమాచారం లేకపోవడం వల్ల ప్రజల నుంచి ఆశించిన స్థాయిలో స్పందన రాలేదని తెలుస్తోంది. మండల స్థాయిలో తొలిసారిగా నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంపై విస్తృత ప్రచారం కల్పించి, అన్ని శాఖల అధికారుల అందుబాటుపై ప్రజలకు ముందస్తుగా సమాచారం అందించాలని పలువురు కోరుతున్నారు. ప్రజావాణి కార్యక్రమానికి నోడల్ అధికారిగా ఎంపీడీవో ఐ ఆండాలు, తహశీల్దార్ బుసిరెడ్డి రామక్రిష్ణరెడ్డి, ఎంపీఓ భూపాల్ రెడ్డి, ఎంఈఓ ఎన్ శ్రీనివాస్, ఏవో శశాంక్, పలు శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్ల కు పట్టాలు, పొజిషన్ సర్టిఫికెట్ లు ఇవ్వాలంటూ...!

## - ఆర్డీవోకు కాంగ్రెస్ నాయకుల వినతి

**మిర్యాలగూడ, ఆగస్టు 17,(ప్రజాజ్యోతి):**

పట్టణంలోని ఇందిరమ్మ కాలనీలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు పట్టాలు, పొజిషన్ సర్టిఫికెట్లు అందించాలంటూ సోమవారం మాజీ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి ,6వ వార్డ్ కౌన్సిలర్ అడావత్ అశోక్ నాయక్ ల ఆధ్వర్యంలో ఆర్డీవో ఎస్ రమణారెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగానాయకులు మాట్లాడుతూ ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేసి అందించడం జరిగిందన్నారు. కానీ పట్టాలు, పొజిషన్ సర్టిఫికెట్ అందజేసే అవకాశం లేకుండా ప్రభుత్వం మారిపోవటం, బి ఆర్ఎస్ పదేళ్ల పాలనలన లో వాటి గురించి పట్టించుకోకపోవడం జరిగిందన్నారు. ప్రస్తుతం నివాసం ఉంటున్న వారికి పట్టాలు,పొజిషన్ సర్టిఫికెట్ఇవ్వకపోవడం వలన వారికి వారి ఇండ్లపై ఎటువంటి హక్కుదారులుగా చట్టపరంగా లేకపోవడం వలన చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.గత కొంతకాలంగా వారికి పట్టాలు పొజిషన్ సర్టిఫికెట్ ఇవ్వాలని కోరడం జరుగుతుందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇండ్ల పట్టాలు,పొజిషన్ సర్టిఫికెట్ తక్షణమే అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబటి వెంకటకృష్ణ , నాగునాయక్, లక్ష్మారెడ్డి, కొట్ట ఆంజనేయులు, కొమ్ముకోటి సైదులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ అభయహస్తం కోసం ఉద్యమిద్దాం చలో కోదాడ బహిరంగ సభను విజయవంతం చేయాలి

**నడిగూడెం, ఆగస్టు 17 , ప్రజా జ్యోతి:**

అంబేద్కర్ అభయహస్తం హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 25న కోదాడలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని రాష్ట్ర కార్యదర్శి బాణాల అబ్రహం పిలుపునిచ్చారు. కాగిత రామచంద్రాపురం, సిరిపురం, నడిగూడెం గ్రామాల్లో సభకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అబ్రహం మాట్లాడుతూ 25న మధ్యాహ్నం ఒంటి గంటకు కోదాడ వర్తక సంఘం ప్రాంగణంలో సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంబేద్కర్ అభయహస్తం కింద రూ.12 లక్షల ఆర్థిక సహాయం, భూమిలేని ఎస్సీ కుటుంబాలకు భూమి, విద్యార్థులకు మెరుగైన విద్య, ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు, విదేశీ విద్యకు ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు. ప్రతి మండలంలో గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయాలని కోరారు. హామీల అమలులో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే దళితుల హక్కుల కోసం ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సభకు మాదిగలు, దళితులు, విద్యార్థులు, మేధావులు, ప్రజాస్వామికవాదులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బల్గూరి హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



# శివ కుటుంబానికి బాబు జగ్జీవన్ రామ్ యువజన సంఘం ఆర్థిక చేయూత

**రామన్నపేట ఆగస్టు 17 (ప్రజా జ్యోతి)**

ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో ముత్యాల శివ మృతి చెందడంతో ఆయన కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. విషయం తెలుసుకున్న బాబు జగ్జీవన్ రామ్ యువజన సంఘం సభ్యులు మానవతా దృక్పథంతో స్పందించి శివ కుటుంబానికి అండగా నిలిచారు. తమ వంతు సహాయంగా రూ.16,300 ఆర్థిక సహాయాన్ని శివ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు మాట్లాడుతూ.. ఆపద సమయంలో బాధిత కుటుంబానికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అన్నారు. శివ కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆపద సమయంలో మానవత్వంతో స్పందించి ఆర్థిక సహాయం అందించిన బాబు జగ్జీవన్ రామ్ యువజన సంఘం సభ్యులను స్థానికులు అభినందించారు.



# ప్రజావాణికి విశేష స్పందన

## - వినతులు స్వీకరించిన ప్రత్యేక అధికారి శ్రీధర్ రెడ్డి

**పెన్‌పహాడ్, ఆగస్టు 17(ప్రజా జ్యోతి):**

మండల కేంద్రంలోని స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది. తమ సమస్యల పరిష్కారం కోసం మండలంలోని వివిధ గ్రామాల నుండి ప్రజలు తరలివచ్చి అధికారులకు వినతి పత్రాలు సమర్పించారు.ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ,ఈ రోజు జరిగిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం ఐదు దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. అందులో నాలుగు దరఖాస్తులు రెవెన్యూ విభాగానికి సంబంధించినవి కాగా, మరొక దరఖాస్తు ఐసీడీఎస్ విభాగానికి చెందినదని ఆయన వివరించారు. ప్రజలనుండి వచ్చిన ప్రతి అర్జీని త్వరితగతిన పరిశీలించి, చట్టపరిధిలో త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో సమస్యలు పెండింగ్‌లో ఉంచకుండా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఏ జానయ్య, తహసిల్దార్ గుమ్మి రాజశేఖర్ రెడ్డి, ఏవో అనిల్ కుమార్, డాక్టర్ రాజేష్, డాక్టర్ వెంకన్న, ఏపీఎం అంజయ్య, ఎంపీఓ బీస్ రాజేశ్వర్, ఏపీఓ రవి, ఏఈ శ్రీనివాస్, ఏ ఈ లింగయ్య, ఈఓఆర్డీ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లతో పాటు మండల స్థాయి అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.






# ప్రభుత్వం పాలిటెక్నిక్ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడొద్దు..!

**- డిప్లమా కోర్సులను ఐటిఐ ఏటీసీ లతో అనుసంధానం చేసే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి**

**- జీవో నం. 97ను వెంటనే రద్దు చేయాలి - ఎస్ ఎఫ్ ఐ తెలంగాణ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మమత**

**మిర్యాలగూడ, ఆగస్టు 17,(ప్రజాజ్యోతి):**

పాలిటెక్నిక్ విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటం ఆడొద్దు అని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ ఎఫ్ ఐ ) రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మమత అన్నారు. సోమవారం మిర్యాలగూడ కమిటీ సమావేశం లో ముఖ్య అతిథిగా ఆమె పాల్గొన్ని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ పేరుతో తీసుకువస్తున్న విధా నాల ద్వారా పాలిటెక్నిక్ డిప్లమా కోర్సులను ఐటి ఐ ఏటీసీ లతో అనుసంధానం చేయడం వలన విద్యార్థుల భవిష్యత్తు ను దెబ్బతీసే నిర్ణయమని అన్నారు.పాలిటెక్నిక్ విద్య అనేది ప్రత్యేకమైన సాంకేతిక విద్యా వ్యవస్థ అని, దాని ప్రమాణాలను మరింత పెంచాల్సిన ప్రభుత్వం అందుకు భిన్నంగా డిప్లమా కోర్సులను ఇతర శిక్షణా కోర్సులతోఅనుసంధానం చేయడం సరికాదని అన్నారు.ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్ పేరుతో సాంకేతిక విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకువచ్చి ఎస్ బి టి ఇ టి వ్యవస్థను బలహీనపరిచే ప్రయత్నాలనుప్రభుత్వం నిలిపివేయాలన్నారు.కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన జాతీయ విద్యా విధానం (ఎన్ ఇ పి -2020) ద్వారా విద్యను కేవలం నైపుణ్య శిక్షణకు పరిమితం చేసే విధానాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకూడదని ఎస్ ఎఫ్ ఐ నాయకులు స్పష్టం చేశారు. పాలిటెక్నిక్ విద్యార్థులకు ఉన్నత విద్య, ఇంజనీరింగ్ విద్య మరియు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.జీవో నం. 97ను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని, పాలిటెక్నిక్ డిప్లమా కోర్సులను మరింత బలోపేతం చేయాలని, కళాశాలల్లో మౌలిక వసతులు, ప్రయోగశాలలు,అధ్యాపకుల ఖాళీల భర్తీ మరియు విద్యార్థులకు అవసరమైనసౌకర్యాలను కల్పించాలని కోరారు.పాలిటెక్నిక్ కోర్సులను ఇంజనీరింగ్ విద్యకుఅనుసంధానిస్తూ మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాల్సిన ప్రభుత్వం, స్కిల్ యూనివర్సిటీ పేరుతో డిప్లమా విద్యను డీగ్రేడ్ చేసే విధానాలను తీసుకురావడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. విద్యార్థుల భవిష్యత్తు తో ప్రభుత్వం చెలగాటం ఆడకుండా, పాలిటెక్నిక్ విద్యార్థులు మరియు విద్యా నిపుణులతో సమగ్రంగా చర్చించి నిర్ణయాలుతీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యల ను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే, పాలిటెక్నిక్ విద్యార్థులను పెద్ద ఎత్తున సమీకరించి భవిష్యత్తులో మరింత బలమైన ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా గర్ల్స్ కన్వీనర్ కావ్య,జిల్లా నాయకురాలు లోహి, డివిజన్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు జగన్, సైదా నాయక్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు

**మోతె ఆగస్టు 17(ప్రజాజ్యోతి )**



మోతె మండల పరిధిలోని నామవరం గ్రామంలో సోమవారం తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో రైతులకు,ఖాతాదారులకు, ఆర్థిక అక్షరాస్యత సదస్సు నిర్వహించారు. అవసరాలకు తగ్గట్టుగా డబ్బును ఖర్చు చేసుకుంటూ ప్రతినెల సేవింగ్ అకౌంట్లో కొంత డబ్బును దాచుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని గ్రామీణ బ్యాంకు అధికారులు ఖాతాదారులకు రైతులకు సూచించారు. ఆర్థిక అక్షరాస్యతతో డబ్బులు సేవింగ్ చేసుకుని అభివృద్ధి చెందవచ్చునని ప్రతివారు ఆర్థిక అక్షరాస్యత కలిగి ఉండాలని సూచించారు. తెలంగాణ గ్రామీణ బ్యాంక్ అకౌంట్ ఉన్న ప్రతి ఖాతాదారుడు ఇన్సూరెన్స్ కలిగి ఉండాలి, పీఎం జె జె బి వై 346/ ఇన్సూరెన్స్ కలిగి ఉంటే సహజ మరణానికి 2,00,000/- పీఎం ఎస్బి వై:-20/- ఇన్సూరెన్స్ కలిగి ఉంటే సంవత్సరానికి ఒక్కసారి కట్టుకుంటే యాక్సిడెంట్లుగా సంభవించిన 2,00,000/- బీమా వర్తిస్తుంది .ఎస్బిఐ జనరల్ ఇన్సూరెన్స్1000/- పాలసీ తీసుకొని ఉంటే 20 లక్షల రూపాయలు బీమా వర్తిస్తుంది 3000/- భీమ తీసుకొని ఉంటే 60 లక్షల రూపాయల బీమా వస్తుందని రైతులకు ఖాతాదారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ ఎల్ సి కర్రీ శ్రీనివాస్ రావు, మేనేజర్ రమేష్, ఫీల్డ్ ఆఫీసర్ సురేందర్, అకౌంటెంట్ లింగారెడ్డి, క్యాషియర్ శేఖర్ రెడ్డి, జిటీ ఐడిఎస్, ఏరియా మేనేజర్ డి.ఎలీషా బ్యాంకు మిత్ర సుప్రియ క్రాంతి, విబికే శాంత గ్రామ పెద్దలు:- మలుసూరు రంగారెడ్డి, కె ఎల్లయ్య, వెంకయ్య, సుశీల, పున్నమ్మ, డి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తుల స్వీకరణ..

**నూతనకల్, ఆగస్టు 17 (ప్రజా జ్యోతి):**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన మండల స్థాయి ప్రజావాణి తొలి వారం కార్యక్రమానికి నలుగురు ఆర్జీదారులు వచ్చి ఆర్జీలు పెట్టుకున్నట్లు మండల అభివృద్ధి అధికారి సునీత తెలిపారు.సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి రెవిన్యూ శాఖకు సంబంధించిన ఆర్జీలు రావడం, సంబంధిత శాఖకు వాటిని బదిలీ చేయడం,అర్జీదారులకు రసీదును ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి పరిశీలకులుగా మండల ప్రత్యేక అధికారి ఎంఎ భారతి హాజరైనట్లు వారు తెలిపారు. ప్రతి సోమవారం మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంట వరకు ఆర్జీలు స్వీకరించబడతాయని తెలిపారు.గ్రామస్థాయిలో నెలకొని ఉన్న ప్రజా సమస్యలను పరిష్కరించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు.23 శాఖలకు సంబంధించిన అధికారులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొంటారని, ఏ శాఖలో ఎలాంటి సమస్యలు ఉన్న వాటి సత్వర పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాసరావు, ఆయా శాఖల అధికారులు, ఆర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.




# పసికందుకు పునర్జన్మ.. యశోదా వైద్యుల ఘనత!

## - 28 వారాలకే జననం వెంటాడిన ప్రాణాంతక సమస్యలు
## - 830 గ్రాముల నుంచి 1.51 కిలోలకు పెరిగిన బరువు
## - అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన మలక్‌పేట్ యశోదా వైద్య బృందం

**చౌటుప్పల్, ఆగస్టు 17 (ప్రజాజ్యోతి):**

అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లో, నెలలు నిండకుండానే కేవలం 830 గ్రాముల బరువుతో జన్మించిన ఓ పసికందుకు మలక్‌పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు పునర్జన్మనిచ్చారు. అధునాతన వైద్య చికిత్స, నిరంతర ఎన్ఐసీయూ పర్యవేక్షణతో బహుళ ప్రాణాంతక సమస్యల నుంచి చిన్నారిని రక్షించి, బరువును 1.51 కిలోలకు చేర్చి సంపూర్ణ ఆరోగ్యంతో డిశ్చార్జ్ చేసినట్లు ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి.ఈ కేసుకు సంబంధించి వైద్యులు వెల్లడించిన వివరాల ప్రకారం.. సదరు గర్భిణికి గతంలో గర్భస్రావాలు కావడం, డీప్ వెయిన్ థ్రాంబోసిస్ (ణఖ), అధిక రక్తపోటు వంటి క్లిష్టమైన సమస్యలు ఉన్నాయి. ప్రస్తుత గర్భధారణలో ప్లాసెంటల్ కోరియోఆంజియోమా, యుటెరోప్లాసెంటల్ ఇన్‌సఫిషియెన్సీ తలెత్తడంతో గర్భస్థ శిశువు ఎదుగుదల తగ్గి, కదలికలు మందగించాయి. దీంతో సాధారణ ప్రసవ గడువు కంటే దాదాపు 11 వారాల ముందే (28 వారాల 2 రోజులకు) అత్యవసరంగా డెలివరీ చేయాల్సి వచ్చింది.జన్మించిన సమయంలో పసిపాప అంతర్గత అవయవాలు పూర్తిగా పరిపక్వం చెందకపోవడంతో తీవ్రమైన రెస్పిరేటరీ డిస్ట్రెస్ సిండ్రోమ్ (=ఖా), శ్వాస తీసుకోవడంలో తీవ్ర ఇబ్బందులు, మెనింజైటిస్, రక్తంలో గ్లూకోజ్ హెచ్చుతగ్గులు, గుండెకు సంబంధించిన పేటెంట్ డక్టస్ ఆర్టీరియోసస్ (గణూ), సెప్సిస్ వంటి అనేక ప్రాణాంతక సమస్యలు తలెత్తాయి.ఈ సందర్భంగా కన్సల్టెంట్ గైనకాలజిస్ట్ డాక్టర్ లేపాక్షి దాసరి మాట్లాడుతూ, గర్భస్థ శిశువు ప్రాణాపాయ స్థితిలో ఉన్న సమయంలో వేగంగా స్పందించి తీసుకున్న సకాలపు వైద్య నిర్ణయం వల్లే నియోనేటల్ కేర్ అందించే అవకాశం దక్కిందన్నారు. అనంతరం కన్సల్టెంట్ నియోనాటాలజిస్ట్ డాక్టర్ సత్యప్రియ సాహూ మాట్లాడుతూ, పసిపాప ఎదుర్కొన్న శ్వాసకోశ, కార్డియాక్, మెటబాలిక్ మరియు ఇన్ఫెక్షన్ సవాళ్లను అధిగమించేందుకు అత్యాధునిక ఎన్ఐసీయూ వెంటిలేటరీ సపోర్ట్ (చీ×గ్రాం, జూగ్రా, ా×వీఎ), సర్ఫాక్టెంట్, ఇన్సులిన్ థెరపీలతో కూడిన సుదీర్ఘ చికిత్సను విజయవంతంగా అందించినట్లు తెలిపారు.అత్యంత తక్కువ బరువుతో జన్మించిన శిశువును కాపాడిన వైద్య బృందాన్ని ఆసుపత్రి డైరెక్టర్ గోరుకంటి పవన్, యూనిట్ హెడ్ కె. శ్రీనివాస్ రెడ్డి, అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదుర ప్రత్యేకంగా అభినందించారు. హైరిస్క్ ప్రసూతి వైద్యం, అత్యాధునిక ఎన్ఐసీయూ మౌలిక వసతులు, నిపుణులైన వైద్య సిబ్బంది సమష్టి కృషితోనే ఇలాంటి అరుదైన విజయాలు సాధ్యమవుతాయని పేర్కొన్నారు.మరిన్ని వివరాలకు ఎ.వాసుకిరణ్ రెడ్డి 97057 71230 / 99499 98378 ఫోన్ నెంబర్లతో సంప్రదించాలని వారు తెలిపారు.

# ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి

**హాలియా,ఆగస్టు17(ప్రజా జ్యోతి)**

ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అనుముల మండల ఎంపీడీవో ఎండి.మజీద్ తెలిపారు. సోమవారం అనుముల మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో 24 శాఖల అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని రూపొందించిందని తెలిపారు.ప్రజావాణి మొదటి రోజు కావడం వలన కేవలం 5 దరఖాస్తులు మాత్రమే వచ్చాయన్నారు.ఇందులో 4 రెవిన్యూ1పంచాయతీ రాజ్ కి సంబంధించినట్లుగా తెలిపారు. రానున్న సోమవారం మరల జరిగే ప్రజావాణిలో ప్రజలు ఎక్కువ సంఖ్యలో పాల్గొని సమస్యలను పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు.దరఖాస్తులను స్వీకరించి ఆన్లైన్ చేయడం జరిగిందని,కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని తెలిపారు.ఏవైనా సమస్యలు ఉంటే ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిలో దరఖాస్తు చేసుకోవాలన్నారు.



# ప్రజావాణితో ప్రజా సమస్యలను పరిష్కరించుకోవాలి....

## - జడ్పీ సీఈవో శిరీష..

**మోతె ఆగస్టు 17( ప్రజా జ్యోతి )**

మోతె మండల పరిధిలోని అన్ని గ్రామాలలోని ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజల వద్దకే ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జడ్పీ సీఈవో శిరీష అన్నారు. ప్రతి సోమవారం మండల కేంద్రంలోని ప్రజావాణి గ్రీవెన్స్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శిరీష పాల్గొని అధికారులు విధిగా హాజరై ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. అదేవిధంగా ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు తప్పకుండా ప్రజావాణి కార్యక్రమంలో ప్రతి సోమవారం ఉదయం పది గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు కార్యక్రమంలో ఉండాలని ఆదేశించారు. నేడు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మండలం నుంచి ప్రజావాణి పిటిషన్లు నాలుగు పిర్యాదు వచ్చినట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజావాణి నోడల్ అధికారి ఎంపీడీవో సందీప్ కుమార్, తహసిల్దార్ ఎం వెంకన్న, ఎంఈఓ గోపాలరావు ,ఏవో అరుణ ,ఎంపీఓ వంశీకృష్ణ , పంచాయతీ రాజ్ ఏఈ రంగారావు , ఎ పి ఓ నగేష్ ,ఎ పి ఎం మంజుల, సూపర్డెంట్ విజయకుమారి, వివిధ శాఖల అధికారులు పాల్గొనారు.



## ఎర్రోళ్ల పాపమ్మ కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం సర్పంచ్  ఈడెం రాదా

**రామన్నపేట ఆగస్టు 17 (ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా  రామన్నపేట మండలం వెల్లంకి గ్రామానికి చెందిన  ఎర్రోళ్ల పాపమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది .ఈ విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్  ఈడెం రాధా శ్రీనివాస్ పాపమ్మ భౌతికకాయాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు. అలాగే అంత్యక్రియల నిమిత్తం వారి యొక్క కుటుంబ సభ్యులకు 5000 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఈడెం శ్రీనివాస్ ,పార్టీ కార్యదర్శి పిట్ట మహేందర్ రెడ్డి, వార్డు సభ్యులు నకరికంటి నరేష్ కుమార్,సండ్ల లింగయ్య ,జింక శాంతి,మరియు కుల పెద్దలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ బి ఎల్ ఓ అవార్డు అందుకున్న లింగాల అనిత..

**నూతనకల్, ఆగస్టు 17 (ప్రజా జ్యోతి):**



స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) సర్వేలో జిల్లా లో మొదటి స్థానంలో ఉన్న మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామంలో పోలింగ్ కేంద్రం నెంబర్ 178 కి బి ఎల్ ఓ గా పనిచేసిన లింగాల అనిత జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్,ఎస్పీ నరసింహ ల చేతుల మీదుగా సోమవారం ఉత్తమ బిఎల్ఓ అవార్డు తీసుకున్నారు.ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ సర్వే ప్రక్రియను 100% పూర్తి చేసి జిల్లాలో మొదటి స్థానంలో ఉన్నందున ఈ అవార్డు తనకు లభించిందని,నిబద్ధతతో సమయానుకూలంగా పని చేసినట్లయితే గుర్తింపు లభిస్తుందని,పని చేస్తున్న వారికి ఇలాంటి ప్రోత్సాహకాలు అందించినట్లయితే ఇంకా ఎన్నో విజయాలను సాధించడానికి కృషి చేసినట్లు అవుతుందని అన్నారు.ఈ అవార్డు రావడం అమితానందాన్ని ఇచ్చిందన్నారు.అనితకు అవార్డు రావడం పట్ల తోటి బిఎల్ ఓ లు, గ్రామస్తులు శుభాకాంక్షలు తెలియజేశారు.



# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

## - ప్రజావాణి పోర్టల్‌లో ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ నమోదు చేయాలి

## - మండల స్థాయి ప్రజావాణిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## - సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 17(ప్రజాజ్యోతి):**

ప్రజల సమస్యల పరిష్కారానికి వేదికగా కొనసాగుతున్న ప్రజావాణి కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా,మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాల్లో స్వీకరించిన దరఖాస్తులను తప్పనిసరిగా ప్రజావాణి పోర్టల్‌లో ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.పాత ప్రజావాణి పోర్టల్‌లో పరిష్కారం కాకుండా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని ఆదేశించారు.కొత్తగా అందుతున్న దరఖాస్తులను ఎప్పటికప్పుడు పోర్టల్‌లో నమోదు చేసి,నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.రాష్ట్ర స్థాయి ప్రజావాణిలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల పరిష్కారంపై సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని కలెక్టర్ తెలిపారు.ప్రజలు సమర్పించిన అర్జీలను అనవసరంగా పెండింగ్‌లో ఉంచకుండా,సమస్య తీవ్రతను బట్టి సత్వర పరిష్కారం చూపాలని ఆదేశించారు.మండల స్థాయిలో ప్రారంభమైన ప్రజావాణి కార్యక్రమంపైనా కలెక్టర్ సమీక్షించారు.మండల స్థాయి ప్రజావాణికి అన్ని శాఖల మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరయ్యేలా జిల్లా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు.మండల స్థాయిలోనే పరిష్కరించగలిగే సమస్యలకు స్థానికంగానే పరిష్కారం చూపడం ద్వారా ప్రజలకు సమయం,వ్యయ ప్రయాసలు తగ్గుతాయని పేర్కొన్నారు.మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

**నేటి ప్రజావాణికి 95 దరఖాస్తులు**

సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 95 దరఖాస్తులు స్వీకరించినట్లు కలెక్టర్ తెలిపారు. వీటిలో భూ సమస్యలకు సంబంధించి 43 దరఖాస్తులు, డీపీఓకు 8, డీడబ్ల్యూఓకు 3, డీఎంహెచ్ఓకు 3 దరఖాస్తులు అందగా, మరో 38 దరఖాస్తులు వివిధ శాఖలకు సంబంధించినవిగా ఉన్నాయి. దరఖాస్తులను శాఖల వారీగా సంబంధిత అధికారులకు పంపించి, సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. హరి సింగ్, డీఆర్వో ప్రేమ్ రాజ్, జిల్లా పరిషత్ సీఈఓ శిరీష, డీఆర్డీఏ పీడీ సన్యాసయ్య, డీఈఓ అశోక్, డీపీఓ యాదగిరి, డీఏఓ శ్రీధర్ రెడ్డి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# తీజ్ పండుగను ఘనంగా నిర్వహించిన గిరిజన మహిళలు

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 17(ప్రజాజ్యోతి):**

తీజ్ పండుగను పురస్కరించుకుని గిరిజన మహిళలు,యువతులు సంప్రదాయబద్ధంగా వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి,తీజ్ మొలకలతో ప్రత్యేకంగా అలంకరించిన బుట్టలను చేతబట్టి వేడుకల్లో పాల్గొన్నారు. తీజ్ పండుగ గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని, మహిళలు భక్తిశ్రద్ధలతో పండుగను నిర్వహించడం ఆనందంగా ఉందని నిర్వాహకులు పేర్కొన్నారు. మహిళలు,యువతులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంప్రదాయ నృత్యాలు, పాటలతో సందడి చేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, యువత, మహిళలు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. తీజ్ పండుగ ద్వారా గిరిజన సంస్కృతి,సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించాల్సిన అవసరం ఉందని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుర్రం తండా సర్పంచ్ ధరావత్ వినోద్ కుమార్, మాజీ సర్పంచ్ బానోతు నాగులు, ధరావత్ మున్నా, రవీందర్, వెంకన్న, బాలాజీ, నెహ్రూ, సురేష్, మధు, ప్రభాకర్, గణేష్, ప్రవీణ్, ఈశ్వర్ తదితరులతో పాటు గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.




# మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి

## - ఆరోగ్యకరమైన జీవితం మన లక్ష్యం కావాలి

## - కె ఎన్ ఎం డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ భీమార్జునరెడ్డి

**మిర్యాలగూడ, ఆగష్టు 17, (ప్రజాజ్యోతి):**



మనిషి శరీరానికి, మెదడుకు హాని కలిగించి, వాటిపై ఆధారపడేలా చేసే మత్తు పదార్థాలకు, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవితం జీవించడం మనందరి లక్ష్యం కావాలని మిర్యాలగూడ కెఎన్ఎమ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మల్గిరెడ్డి భీమార్జున రెడ్డి విద్యార్థులకుసూచించారు. నషా ముక్త్ అభియాన్ లో భాగంగా కళాశాలలోని ఎన్ఎస్ఎస్ విభాగం, పట్టణంలోని బ్రహ్మకుమారి సంస్థ ఆధ్వర్యంలో సోమవారంవిద్యార్థులకు మాదకద్రవ్యాలు సేవించడం వల్ల ఎదురయ్యేప్రమాదాలపై యాంటీ డ్రగ్అవగాహన కార్యక్రమానికి అధ్యక్షత వహించి ఆయన మాట్లాడుతూగంజాయి, సిగరెట్, గుట్కా, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల వినియోగం మొదట సరదాగా లేదా స్నేహితుల ఒత్తిడితో ప్రారంభమైనప్పటికీ, క్రమంగా అది వ్యసనం గా మారి వ్యక్తిజీవితాన్ని నాశనం చేస్తుందన్నారు. ఆరోగ్యం దెబ్బతినడం, విద్యలో వెనుకబడటం, కుటుంబ సంబంధాలు చెడిపోవడం, ఆర్థిక సమస్యలు తద్వారా నేరాలకు దారితీయడం వంటి అనేక ప్రతికూల పరిణామాలు ఎదురవుతాయని హెచ్చరించారు. యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి, వారి శక్తి, ప్రతిభ, ఆలోచనా సామర్థ్యం దేశాభివృద్ధికి వినియోగించాలన్నారు. మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండేందుకు క్రీడలు, యోగా, పఠనం, సృజనాత్మక కార్యక్రమాలు, మంచి స్నేహితుల సహవాసం ఎంతోఉపయోగపడతాయన్నారు. అనంతరం విద్యార్థులచే మత్తు పదార్థాలకు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలోఎన్ఎస్ఎస్. నిర్వాహకులు ఎస్.శ్రీనివాసరావు, ఆర్. స్వప్న, బ్రహ్మకుమారి సంస్థ నిర్వాహకులు స్పందన, వెంకటేశ్వర్లు, భవాని, మాధవి, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థినీ విద్యార్థులుపాల్గొన్నారు.

# ప్రయాణికులపై దురుసుగా ప్రవర్తిస్తున్న కండక్టర్, డ్రైవర్

**చండూరు ఆగస్టు 17 (ప్రజా జ్యోతి)**

సోమవారం నల్లగొండ నుండి చండూర్,మాల్ హైదరాబాద్ కు వెళ్తున్న ఎలక్ట్రికల్ బస్ నెంబర్ టీజీ 05 యు 0558 గల బస్ నలగొండ నుండి 6:30 కి బయలుదేరిన బస్సు లో ఉన్న ప్రయాణికుల పట్ల కండక్టర్,డ్రైవర్ దురుసుగా ప్రవర్తిస్తూ ముసలోలపై చేతకాకుంటే ఎక్కడికన్నా చావండి కానీ తొందరగా ఎక్కిదిగాలి ప్రయాణికులపై ఆవేశం వెళ్లగకుతూ అలా అనడం మంచి ప్రవర్తన కాదని బస్సులో ఉన్న ప్రయాణికులు అడగగా మీ దిక్కున చోటు చెప్పుకోండి అంటూ మా ఇష్టం వచ్చినట్టుగా మాట్లాడుతాం అంటున్నారు. ఇలాంటి డ్రైవర్ కండక్టర్లపై తగు చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన ఉచిత బస్సు స్కీం దుర్నియోగం చేయొద్దని కోరుతున్నాం.




# బిగ్ బాస్ అగ్ని పరీక్షలో టాప్ 15కు ఝాన్సీ ఎంపిక కావడం పట్ల హర్షం

## - విద్యా భారతి హై స్కూల్ సోషల్ టీచర్ ఆరాల రమేష్ యాదవ్

**చివ్వెంల ఆగస్టు 17(ప్రజాజ్యోతి):**

చివ్వెంల మండలం కోమటికుంటకు చెందిన తన శిష్యురాలు గుండెబోయిన ఝాన్సీ వ్యవసాయ కుటుంబం నుంచి బిగ్ బాస్ అగ్నిపరీక్షలో అదరగొట్టి టాప్ 15 లో చోటు దక్కించుకోవడం పట్ల హర్ష వ్యక్తం చేస్తున్నట్లు విద్యా భారతి హై స్కూల్ సోషల్ టీచర్ ఆరాల రమేష్ యాదవ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 2013 నుంచి2018 వరకు సిద్ధార్థ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించిందని పాఠశాలలో విద్యను అభ్యసించే సమయంలో చిన్ననాటి నుంచే పాటలపై ఆసక్తితో గుర్తింపు తెచ్చుకుందని తన ప్రతిభతో పాటల పై ఆసక్తితో సింగర్ గా బుల్లితెరపైకి ఎదగడం సూర్యాపేట ఖ్యాతిని ఉభయ తెలుగు రాష్ట్రాలకు,దేశం నలు మూలలకు చాటి చెప్పిందన్నారు.

